


న్యాయస్థానం కిక్కిరిసిపోయింది. మరొక్క మనిషి వొచ్చి నిలుచుందుకు కూడా అక్కడ ఖాళీ లేదు. అది ఎప్పుడూ అలా ఉండదు. నిజానికి ఆ న్యాయస్థానం హాలు ప్రారంభోత్సవం నాడు అలా నిండింది. పద్నాలుగేళ్ల తరవాత-మళ్లీ ఇవాళ ఇలా నిండింది. అందుకు కారణం పదోన్నతి పొంది, ఆ వేళ అక్కడ మాజిస్ట్రేటుగా చేరుతున్న కొత్త న్యాయమూర్తి ఎంత మాత్రం కాదు. అందరు పురప్రముఖులు అక్కడ చేరడానికి అసలు కారణం ఆ నాటి వ్యాజ్యం. అదొక ప్రజాహితవ్యాజ్యం-అంటే పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్.

ఇలాంటి కేసులు భారతదేశంలోనే అతి అరుదు. ముంబై చెన్నయ్, కోల్‌కత్తా, హైదరాబాద్, విశాఖపట్నం వంటి మహానగరాల కోర్టులలోనే మచ్చుకైనా రావు ఇలాంటి కేసులు. అలాటిది పెద్ద గ్రామమే తప్ప పట్నమే కాని ఆ వూరి న్యాయస్థానానికి ఆ విధమైన ప్రజాహితవ్యాజ్యం రావడం అబ్బురమే. మన దేశంలో తెల్లవారి లేచింది మొదలు, మనుషులు న్యూసెన్సు (అసౌకర్యం కలిగించడం) చేయడానికో, భరించడానికో అలవాటు పడి పోయారు.

అచ్చి పెళ్లి లచ్చి పీకల మీద కొచ్చిందన్నట్లు... ఆ ప్రజాహిత వ్యాజ్యం-జడ్జిగారికి ప్రాణసంకటంలా తగులుకుంది. అన్న ప్రాశన నాడే ఆవకాయ అన్నట్లు ఉన్నతపదవిలో చేరుతూండగానే ఇలాంటి-ఇంటా వంటా లేని కేసు! వాయిదా వేసేందుకు వీలు లేదు. ఏ ఋణపత్రమో, వ్యభిచారం కేసో అయితే ఎంత బాగుండేది! శివా! అని బోణీయే ఇలాంటి కరక్కాయలాటి గడ్డు వ్యాజ్యమా?-అనుకుంటూనే గడియారం పదకొండు గంటల లోనూ ఎనిమిదో గంట కొడుతూండేసరికి న్యాయమూర్తి కోర్టు హాలులోకి ప్రవేశించారు, ముఖంలో గంభీరత్వాన్ని నింపుకునీ... నిండు కుండలా తొణకకుండానూ.

న్యాయాధీశుల గౌరవసూచకంగా అక్కడ న్యాయవాదులు, నగర ప్రముఖులు అందరూ లేచి నిలుచుని నమస్కరించారు. కొందరు నోటితోనూ, మరి కొందరు చేతులతోనూ.

న్యాయమూర్తి తమ ఆసనం స్వీకరించి, లాంఛనాలు పూర్తి చేశాక, కోర్టు గుమాస్తా కేసు కట్టను బల్ల మీదుంచాడు. చదివిన వివరా లను బట్టి అక్కడివారందరూ మరింత ఏకాగ్రతతో చూడసాగారు.

న్యాయవాది లేచి-"నిరంజన్ అనే వ్యక్తి, తన ప్రవర్తనతో సమాజంలోని అనేకులకి అసౌకర్యమూ, మనఃపరితాపమూ కలిగి స్తున్నాడు. ప్రసూతికేంద్రాలకు వెళ్లి అక్కడ శిశుజననం జరిగితే నిరంజన్ భోరుమని దుఃఖిస్తాడు. బిడ్డ పుట్టినందుకు ఆ తల్లిదండ్రులూ, బంధువులూ సంతోషిస్తూంటే, ఈ నిరంజనేమో అపశ్రుతిలా ఏడుపు ముఖం పెట్టుకుని దుఃఖిస్తాడు. అలాగే... ఏ శవమైనా శ్మశానానికి దహనం చేయబడడానికి ఊరేగింపుగా తీసుకువెళ్లబడుతూ, మృతుని బంధువులు శోకంతో అల్లాడి పోతూంటే- ఈ నిరంజన్ పకపక నవ్వుతాడు, శవాన్ని చూసి. చితి మీద శవం కాలుతూంటే. 'మృతుడా! నీకు నా అభినందనలు!' అని ఆనందంతో కేకలూ, గంతులూ వేసినంత పని చేస్తాడు. చనిపోయిన వ్యక్తితో ఇతనికే విధమైన సంబంధమూ ఉండ నక్కర్లేదు.

"ఎక్కడైనా మరణవాద్యం వినపడితే చాలు, శవాన్ని వెతుక్కుంటూ అక్కడికి వెళ్తాడు. ఒక వేపు శవం తాలూకు బంధు వులూ, స్నేహితులూ, గుండెలవిసేలా రోదిస్తూంటే, ఈ నిరంజ నేమో సంతోషకరమైన సంఘటనలో పాల్గొంటున్నట్లు పకపక నవ్వుతూ, 'ఎంత అదృష్టవంతులు!' అని కట్టెను అభినందించడం. యువరానర్! ప్రసూతికేంద్రాలలోకి ఇతన్ని రానీయకుండా ఎంత ప్రయత్నించినా ఎలాగో సందు చేసుకుని దూరేస్తాడు. ప్రభుత్వ ఆసుపత్రులు కనుక వాళ్లేమీ చెయ్యలేరు. జననానికి బంధువులు సంబరపడుతూంటే ఏ విధంగానూ సంబంధించని ఇతను, శోకిం చడమూ; మరణానికి అయినవాళ్లు దుఃఖిస్తూంటే ఇతను సంతోషం ప్రకటించడమూ, ఆ జననమరణాలకి శంబంధించిన వీరికి మనఃక్లేశం

కలిగించకమానవు కదా!? అలాగే ఇతని విపరీత ప్రవర్తన వల్ల బాధచెందినవారి తరపున నిరంజన్ అనబడే ఈ ముద్దాయికి తగిన శిక్ష విధించి సమాజానికి అహితం జరగకుండా చూడగలరని కోరుతున్నాను."

న్యాయమూర్తి-బోనులోని ముద్దాయి వేపు చూసి-"మీ పేరు?" అడిగారు.

"నిరంజన్" అంటూ నమస్కరించాడు ముద్దాయి.

"మీ మీద ఆరోపించబడిన నేరం-అర్థమైందా?"

"అయింది."

"ఆ నేరాన్ని చేసినట్లు మీరంగీకరిస్తున్నారా?"

"ఆ పనులు నేను చేశానని అంగీకరిస్తాను. కాని... అవి... నేరాలంటే మాత్రం అంగీకరించ లేను!" అతని కంఠం స్థిరంగా ఉంది.

"మీ తరపున వాదించడానికి న్యాయవాదెవరైనా ఉన్నారా?"

"లేరు."

"న్యాయస్థానాన్ని-మీకు న్యాయ వాదిని నియమించమని కోరతారా?"

"కోరను. నేను నిజమే చెప్పదలుచున్నాను. విద్యావిహీనుడిని కాను కనుక, నా తరపున నేను చెప్పదలచుకున్నది, చెప్పగలనని భావిస్తున్నాను."

"మీరేం చేస్తుంటారు?"

"ఒక ప్రభుత్వకార్యాలయంలో చిరుద్యోగిని."

"వివాహితులేనా?"

"కాదు".

న్యాయాధీశులు ఆశ్చర్యంగా చూసి, "మీకు పిల్లలు, సంసారం ఏర్పడగలిగేంత వయస్సుందను కుంటాను. మరి, మీరెందుకు వివాహం చేసుకోకుండా ఉండిపోయారు? జీతం చాలదనా?"

"కాదు. జీతం-ఎంతైతే చాలుతుందని? అవసరాలనూ, కోరికలనీ అదుపులో పెట్టుకుంటే అల్పాదాయంలో అయినా హాయిగానే రోజులు గడపవచ్చు."

"మరి, మీరెందుకు పెళ్లి చేసుకోలేదు? ఈ ప్రశ్నకి సమాధానం చెప్పడం మీకిష్టం లేకపోతే-చెప్పనక్కర్లేదు. అభ్యంతరం లేకపోతేనే చెప్పండి...." అన్నారు మాజిస్ట్రేట్.

"చెబుతాను. నిజానికిది వ్యక్తిగతమైన ప్రశ్న. కాని, నా ప్రవర్తనని అర్థం చేసుకుందుకూ, నేను సామాజికద్రోహిలా కనిపించడానికి కారణం తెలుసుకుందుకూ, నా జీవనదృక్పథమూ, ఆలోచనా వైఖరి అర్థమయ్యేందుకూ, మీరడిగిన ప్రశ్నకు నా ధోరణిలో జవాబు చెబుతాను. నేను పిచ్చివాడినో, మానసికరోగినో కాను. కొంచెం సంస్కృతం, కొంచెం తెలుగు, జీవికకు పనికొచ్చే పాటి యితరవిద్యలు-ఇరవయ్యేళ్లు వొస్తుంటే ఒక ప్రమాదంలో అమ్మ, నాన్నగారు ఒకేసారి, నా కళ్ల ముందే మరణించారు. అంతవరకూ ముగ్గురమూ మాట్లాడుకుంటూనే ఉన్నాం. వారి హఠాన్మరణాలు నాకు తెలియకుండానే నా ఆలోచన తీరు మీద ప్రభావం చూపాయేమో. జీవితం మీద వైరాగ్యం కలిగింది. ఏమిటీ జీవితం?- అనిపించింది. దీని మీదా ఆసక్తి కలగలేదు. ఒక విధమైన నిరాసక్తతా, నిర్లిప్తతా ఆవరించాయి. అందుకు కారణం ఒంటరితనమేనేమో. సరిగ్గా అప్పుడు..."

కోర్టు హాలులోని అందరూ అతని వేపు చూశారు.

"మరి, మీరెందుకు పెళ్లి చేసుకోలేదు? ఈ ప్రశ్నకి సమాధానం చెప్పడం మీకిష్టం లేకపోతే-చెప్పనక్కర్లేదు. అభ్యంతరం లేకపోతేనే చెప్పండి...." అన్నారు మాజిస్ట్రేట్. "చెబుతాను. నిజానికిది వ్యక్తిగతమైన ప్రశ్న. కాని, నా ప్రవర్తనని అర్థం చేసుకుందుకూ, నేను సామాజికద్రోహిలా కనిపించడానికి కారణం తెలుసుకుందుకూ, నా జీవనదృక్పథమూ, ఆలోచనా వైఖరి అర్థమయ్యేందుకూ, మీరడిగిన ప్రశ్నకు నా ధోరణిలో జవాబు చెబుతాను.

"ఒక మిత్రుడు, నాకు పుస్తకం బంగీ కానుకగా పంపాడు. అవన్నీ వేదాంతగ్రంథాలే. అలాగని వాటిలో అర్థం కాని భాష కానీ, అందని భావాలు కానీ, లేవు. ఆధ్యాత్మికత పేరిట నేల విడిచిన సాము లేదు. వాటిలో ఏదో ఆకర్షణ ఉంది. ఒక పుస్తకం చదివాను అంతే... మిగిలినవి కూడా అన్నీ చదవకుండా ఉండలేకపోయాను. చెప్పానుగా, ఆ గ్రంథాలలో మనిషిని ఆకట్టుకునే అద్భుతశక్తి ఏదో దాగుంది.

"అవి-ఒకసారి చదివితే మరోసారి చదవాలనిపిస్తాయి. క్రమంగా తమలోకి లాక్కుపోతాయి. అవి అంత శక్తిమంతమైనవి. ఆ గ్రంథాలలో రాయబడిన విషయాలు ఎంత సత్యంగా గోచరిస్తాయంటే- వాటి ముందు మన జీవితవిధానం చాలా డొల్లగా, అర్థరహితంగా అనిపిస్తుంది. ఈ ప్రపంచం ఎంత మాయో తెలిసిపోతూంటుంది.- అవి అర్థమయ్యేకొద్దీ. ఆ అమూల్యమైన పుస్తకాలను రాసినవారు స్వామి వివేకానంద, శ్రీరామకృష్ణ పరమహంస, వారి శిష్యులూ. జీవితంలోని మాయనీ, జీవితపరమార్థాన్నీ మనిషికి స్పష్టంగా అరటిపండు వొలిచి చేతిలో పెట్టినట్లు చెప్పే అద్భుత ఆధ్యాత్మిక గ్రంథాలవి."

నిరంజన్ వాక్ప్రవాహానికి ఆనకట్ట వేస్తూ-న్యాయమూర్తి కోర్టుని అరగంట సేపు వాయిదా వేశారు.

"ఇక్కడున్న ప్రతివాడూ తమ అంతరాత్మని ఒక ప్రశ్న వేసుకోండి. 'నేను నిజంగా సుఖంగా ఉన్నానా?'-అని. ఆత్మ వంచన చేసుకోకుండా చెప్పండి-ఎవరేనా నిజంగా సుఖంగా ఉంటే. ఉండరు, ఉండలేరు. ఎందుకంటే నరజన్మంటేనే నానాయాతనామయం. అందుకే-జన్మదుఃఖం, జరాదుఃఖం అన్నారు. దుఃఖం లేని సుఖమూ, విషాదం లేని ఆనందమూ, చీకటి లేని, వెలుగూ లేని భూమి మీద, విజ్ఞులెవరూ జన్మ ఎత్తాలని కోరుకోరు. జన్మజన్మల బంధం తెంచుకుందుకే ప్రయత్నిస్తారు. గాలిబ్ మహాకవి ఏమన్నాడు?


"ఇలకు రాకపోకల స్వేచ్ఛ నాకు ఉన్న,
రాకయుందును..." అనలేదూ? దీన్ని బట్టి తెలియడం లేదూ, ఈ భూమి మీద పుట్టడం అవాంఛనీయమనీ, అవివేకమనీ.

"ఇక్కడి సుఖాలూ, జీవితమూ, శాశ్వతమా? ఎంత మాత్రమూ కాదు. కనుకనే,

'కన్ను తెరిస్తే జననం,
కన్ను మూస్తే మరణం
రెప్పపాటే కదా జీవితం?' అంటూ నీటి బుడగలా ఎప్పుడూ తెలియకుండానే పేలిపోయే జీవితపు క్షణభంగురతత్వాన్ని చక్కగా చెప్పారు కవి. మరి... ఇలాంటి మానవజీవితంలోకి రావడం విచారించదగిందే తప్ప పొంగిపోడానికేముంది? మాతృగర్భంలో రక్తమూ-చీముల మధ్య నరకమే నవమాసాలూ అనుభవించి భూమి మీద పడి పెరిగాక రోగం, వార్ధక్యం, తాపత్రయాలు... అన్నీ భయాలే, దినదినగండమే. ఈ ప్రపంచం నిండా దుఃఖమే. మరి వెల్లివిరుస్తుంది తెలిసినవారికి? ఎలాగో ఒకలాగ ఈ దుర్భర జీవితం గడిపి, మరణమనే వరం పొంది, జీవితానికి మంగళం పాడగలిగినందుకూ, మరో లోకం వెళ్లిపోతున్నందుకూ ఆ మనిషిని

అభినందించాలి. అతనికి విముక్తి లభించిందని ఆనందించాలి. అంతే తప్ప, చనిపోయిన మనిషి కోసం ఏడవడమేమిటి? మనం జీవితాన్నీ, దాని విలువలనీ సరిగా అర్థం చేసుకోలేక పోవడమే కాదు, తిరకాసుగా-అట్నించిటు అర్థం చేసుకుంటున్నాం. అందుకే -ఏడవవలసిన జననాన్ని పండుగ చేసుకుంటున్నాం; పండగ చేయవలసిన మృత్యువుని పరితాపంతో అవమానిస్తున్నాం. కాదంటారా?" అక్కడున్నవారిని సూటిగా అడిగాడు.

"సరే. నిరంజన్! మీ అభిప్రాయాలు సత్యమే కావొచ్చు. సవ్యం మాత్రం కావు. ఎందుకంటే. మీరు ఈ ప్రపంచంలోనే, సమాజంలోనే బతుకు తున్నారు, మా అందరితో పాటూ. మీరూ, మాలాగే సామాజికనియమావళికి కట్టుబడి ఉండాల్సిన బాధ్యత మీ మీద ఉంది. మనది ప్రజాస్వామ్యదేశం. నలుగురు మేధావుల మాట కంటే, ఐదుగురు విద్యావిహీనులు ముక్త కంఠంతో చెప్పిన ఏ మాటకైనా చెల్లుబాటెక్కువ. అధిక సంఖ్యాకుల తోవనే మిగిలిన వారూ అనుసరించాలి. నిరంజన్! మీరు మేధావులు, ఆధ్యాత్మికజ్ఞాన సంపదను పోగుచేసుకున్నవారు. కాని మీ చుట్టూ



వున్న మేము, మీ స్థాయి మనుషులం కాము. జీవిత విలువలు మావి వేరు. ఐతే, సంఖ్యా పరంగా మేమెక్కువ. సమాజం మా సిద్ధాంతాలనే ఆమోదించింది. తరతరాలుగా మేము ఈ సూత్రాలనే అనుసరిస్తూవస్తున్నాం. శాంతితో జీవిస్తున్నాం. ఈ శాంతిని భగ్నం చేయడం నేరం. ఈ నేరానికి మీరు శిక్షార్హులు..." చెప్పి, మధ్యాహ్న భోజన సమయమైందని న్యాయస్థానాన్ని వాయిదా వేశారు న్యాయమూర్తి.

భోజనవిరామానంతరం, విచారణ మళ్లీ ప్రారంభమయ్యాక, "ప్రత్యక్షంగానూ, పరోక్షం గానూ ముద్దాయి నిరంజన్ తన నేరాన్ని అంగీకరించాడు. కనుక ఈ నేరాన్ని ప్రథమ అపరాధంగా భావించి న్యాయస్థానం అతన్ని క్షమిస్తోంది. ఐతే, అతను తన ప్రవర్తనను మార్చుకోవలసివుంది. ప్రసవాలు జరిగే కేంద్రాలకు వెళ్లి శిశువుల బంధువుల మనసు నొప్పించేలా విషాదం ఒలికించడమూ; శవాల వెనుక బంధువులతో తాను వెళ్లి, వాళ్లందరూ ఏడుస్తుంటే తాను శవాన్ని చూసి నవ్వడమూ ఇకపై చేయకూడదు. ఆ షరతులకి లోబడి ఈ సమాజంలో ఉన్నా సరే, లేదా ఎవరూ జనం లేని ఏ అడవులకో పోయి ఏకాంతవాసం చేసినా సరే. ఇప్పుడు జరిగిన తప్పులు మళ్లీ అతను చేస్తే, తీవ్రదండనకు గురి కావలసివస్తుందని హెచ్చరిస్తూ, ముద్దాయి నిరంజన్‌ని న్యాయస్థానం విడుదల చేస్తోంది" అని తీర్పు చెప్పారు న్యాయాధీశులు.

నిట్టూర్పు వదులుతూ బోను దిగాడు నిరంజన్.

"ఒక మిత్రుడు, నాకు పుస్తకం బంగీ కానుకగా పంపాడు. అవన్నీ వేదాంతగ్రంథాలే. అలాగని వాటిలో అర్థం కాని భాష కానీ, అందని భావాలు కానీ, లేవు. ఆధ్యాత్మికత పేరిట నేల విడిచిన సాము లేదు. వాటిలో ఏదో ఆకర్షణ ఉంది. ఒక పుస్తకం చదివాను అంతే... మిగిలినవి కూడా అన్నీ చదవకుండా ఉండలేక పోయాను. చెప్పానుగా, ఆ గ్రంథాలలో మనిషిని ఆకట్టుకునే అద్భుతశక్తి ఏదో దాగుంది.

# మీకు తెలుసా...?

సాధారణంగా ఒకరు ఆవలించగానే, ఆటోమేటిక్‌గా ఇంకోరు ఆవలిస్తారు. అందుకు కారణం లేదు. ఒక అంటు జాడ్యం అంటే సరిపోతుందేమో? ఆవలింతకు అన్న ఉన్నాడు కానీ తుమ్ముకు తమ్ముడు లేడని సామెత. ఒకప్పుడు జనం ఒకే రకంగా కష్టించి పనిచేసేవారు. ఆ పాత రాతి యుగంలో ఎదుటి వేటగాడు నవ్వితే, వీడూ నవ్వేవాడు, అంటే నేను నీతో ఉన్నా అనే భరోసా, ఇవ్వటం అన్నమాట. అలాగే ఎదుటివాడు ఆవలిస్తే నేను అలసిపోయా అని వీడూ తన భావాన్ని ప్రకటించే



వాడన్నమాట! ఇది చదవగానే మీకూ ఆవలింత వస్తోంది గదూ? ఈ జబ్బు మనలోనే కాదు, చింపాంజీలకు కూడా ఉంది సుమండీ!

- ఎ. రాజ్యశ్రీ